క్లుప్తంగా

హుజూరాబాద్‌లో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నామని మండల విద్యాధికారి కేతిరి వెంకట నరసింహారెడ్డి, నిర్వాహక కార్యదర్శి సొల్లు సారయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. 29, 30 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోటీలు జరుగుతాయని, అండర్–14, 17 బాలబాలికలకు పోటీలు నిర్వహించి, ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం వ్యాయామ ఉపాధ్యాయులు విధిగా హాజరై టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు.

ముగిసిన క్రీడలు



విజేతలతో ఉపాధ్యాయులు

మానకొండూర్: మండలంలోని దేవంపల్లి గురుకుల పాఠశాలలో ఎస్‌జీఎఫ్ అండర్–14 క్రీడా పోటీలు మంగళవారంతో ముగిశాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. హెచ్ఎం ఎస్. సుదర్శన్, టీచర్ ఆర్. నర్సయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు



టై, బెల్టులతో విద్యార్థులు

గన్నేరువరం: మండలంలోని మైలారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్, సాంబయ్యపల్లె గ్రామానికి చెందిన అన్నాడి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి ముత్యంరెడ్డి జ్ఞాపకార్థం టై, బెల్టులు సమకూర్చారు. మంగళవారం ఉపాధ్యాయులు, గ్రామస్తులు కలిసి విద్యార్థులకు అందజేశారు. ప్రాథమిక విద్య ఇదే పాఠశాలలో చదివానని, ఓనమాలు దిద్దిన పాఠశాలకు సామగ్రిని అందించడం ఆనందం ఉందని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ ఉందని, క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు. టీచర్లు శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మణ్

చిగురుమామిడి: ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని చిగురుమామిడి సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పారిశుధ్య, ఆశా, ఏఎన్‌ఎంలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో మాట్లాడుతూ.. స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా ప్రభుత్వం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రజలు జ్యూట్, బట్ట సంచులను ఉపయోగిస్తూ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో జీపీకార్యదర్శి వెంకటరమణ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే ప్రొసీడింగ్‌లు



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

శంకరపట్నం: ఓట్ల కోసమే ఎమ్మెల్యే ప్రొసీడింగ్‌లు జారీ చేస్తున్నారని మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడారు. గతంలో మండలంలోని వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరు చేసినట్లు క్షీరాభిషేకం చేసుకున్నారు, ఇప్పుడు లోలెవల్‌బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.కోటి నిధుల ప్రొసీడింగ్ మళ్లీ జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం వివిధ మండలాల్లో గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించడం ప్రజలను మోసం చేయడమేనని, బీఆర్‌ఎస్ నాయకుల మోసాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈసమావేశంలో మండల అధ్యక్షుడు బస్వయ్య, నాయకులు మల్లారెడ్డి, తిరుపతి, వెంకటేశం, సదానందం, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నా మట్టి నా దేశం

సైదాపూర్: మండలంలోని గుజ్జులపల్లిలో మంగళవారం నా మట్టి నా దేశం కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను సన్మానించారు. వారి ఇంటి నుంచి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ తపాలా సూపరింటెండెంట్ సునీల్, మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు, అన్నదానం



మానకొండూర్: పూజల్లో సుడా చైర్మన్ జీవీఆర్



రామడుగు: వెలిచాలలో...



తిమ్మాపూర్: అన్నదానంలో పాల్గొన్న భక్తులు



రామడుగు: దీపాలంకరణ చేసిన విద్యార్థులు

మానకొండూర్: మండల కేంద్రంలో ట వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు, జెడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సీఐ రాజ్‌కుమార్, సర్పంచులు గోపాల్‌రెడ్డి, పృథ్వీరాజ్, నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని వెలిచాల, వెదిర గ్రామాల్లో మంగళవారం వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెలిచాల సర్పంచ్ వీర్ల సరోజన, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ స్కూల్‌లో వినాయకుడికి సహస్ర దీపాలంకరణతో పాటు విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు.

హుజూరాబాద్: పట్టణంలోని 25వ వార్డులో ప్రగతి యూత్ ఆధ్వర్యంలో ట వినాయక మండపం వద్ద వార్డు కౌన్సిలర్ పాల కిషన్ అన్నదానం చేశారు.

వీణవంక: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు బీజేపీ మండల నాయకులు ఒక్కో మండపానికి రూ.3వేల చొప్పున అందజేశారు. సీనియర్ నాయకుల్లు మల్లారెడ్డి, వెంకటేశ్, నరేశ్, రాజు, కుమార్, సంతోష్, రాష్ట్ర నాయకులు అఖిల్‌పాషా, కిరణ్ ఉన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినిరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. 134 మండపాలకు రూ.ఐదువేలు చొప్పున రూ.6,70,000 అందజేశారు. ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్, ఎంపీటీసీ ఎక్కటి సంజీవరెడ్డి, మొగిలి పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోని శ్రీహోమ్స్ టౌన్‌షిప్‌లో గణనాథుడికి పూజలు చేశారు. టౌన్‌షిప్‌లోనివారు కుటుంబసమేతంగా హాజరయ్యారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి గణపతి సహస్ర నామం పఠించారు. సాయంత్రం పూజలు, భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. నిర్వాహకుడు లింగంపల్లి రాధాప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ,అధికారులు

హుజూరాబాద్: వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి సూచించారు. మంగళవారం కొత్తపల్లి ఎస్సారెస్పీ కెనాల్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం నిమజ్జనోత్సవం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీస్‌శాఖ నియమ నిబంధనలను పాటించాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, వైస్ చైర్‌పర్సన్ నిర్మల, సీఐ రమేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జమ్మికుంట: భక్తిశ్రద్ధలతో నిమజ్జనం జరుపుకోవాలని జీవన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధి నాయిని చెరువు వద్ద మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పరిశీలించారు. నిర్వాహకులు శాంతియుతంగా నిమజ్జనం జరుపుకోవాలన్నారు. బందోబస్తు, పార్కింగ్‌కు సంబంధించిన విషయాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ రజిని, టౌన్ సీఐ రమేశ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గన్నేరువరం: నిమజ్జనానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై చందా నర్సింహారావు అన్నారు. మండలకేంద్రంలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిరంతరం గస్తీ ఉంటుందన్నారు. ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూమయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు సుధాకర్, సాయి, తిరుపతి పాల్గొన్నారు.

ఐలమ్మకు నివాళి



రేకొండలో ఐలమ్మ విగ్రహావిష్కరణ

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ఆశయాలను కొనసాగించాలన్నారు. జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చిగురుమామిడి మండలం రేకొండలో ఐలమ్మ విగ్రహాన్ని రజక సంఘం గ్రామ అధ్యక్షుడు దుడ్డేల సదానందం ఆవిష్కరించారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిందని కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్

పారిశుధ్య కార్మికులకు వైద్యపరీక్షలు



చొప్పదండి: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



జమ్మికుంట: పరీక్షలు చేస్తున్న డాక్టర్ విజయ్

చొప్పదండి: స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ సిబ్బందికి వైద్యాధికారి రమాదేవి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. అనంతరం నాల్గో వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కౌన్సిలర్ చేపూరి హేమ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. డీఎంసీ శ్రీవాణి, ఏడీఎంసీ మానస, మేనేజర్ ప్రశాంత్, గట్టయ్య, సీహెచ్‌వో ప్రసాద్, సులోచన, శివాణి పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా వావిలాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించారు. 200 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎల్ఎంహెచ్‌పీ వైద్యులు విజయ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్నకోటీ, కౌన్సిలర్లు రాజు, వీరన్న, మేడిపల్లి రవీందర్, దేశిని రాధసదానందం, హెల్త్ అసిస్టెంట్ మహేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సదానందం, ఎన్విరాల్‌మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, వైద్య సిబ్బంది స్వరూప, రాధ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు

సైదాపూర్: వేతనాలు, వంటసామాను, కూరగాయల బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, అప్పటివరకు వంట చేసేది లేదని మధ్యాహ్న భోజన నిర్వాహకులు మంగళవారం మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకుల మండల అధ్యక్షురాలు లక్ష్మి, భాగ్యలక్ష్మి, కనకమ్మ, శ్యామల, షాజన్, రాజేశ్వరి, సుభద్ర, కొమురమ్మ, వెంకటమ్మ, సారమ్మ, చిలుకమ్మ, పద్మ, దేవేంద్ర,మమత, సరిత ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రామడుగు: మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణ కులసంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను రామడుగు మండల నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సముద్రాల శ్రీనివాస్, నారాయణ, నాయకులు రాజేందర్, సత్యం, రవీందర్, శంకర్, సంతోష్, రవి, చందు, రాజు, దేవేందర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



సమ్మె నోటీసు అందిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

రామడుగు: రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ... మంగళవారం మండల పరిషత్ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో రాజశేఖర్‌రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఆపరేటర్లు శ్రీనివాస్, జక్కుల శ్రీనివాస్, పెంచాల జశ్వంత్‌రావు, ఎస్. రేణుక పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: జీపీల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు మంగళవారం ఎంపీడీవో జయశ్రీ, ఎంపీవో సురేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ 27 నుంచి సమ్మెకు దిగుతున్నామని తెలిపారు. కంప్యూటర్ ఆపరేటరు అనిల్, స్వాతి, లావణ్య, కావ్య, విజయ్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.


మెడల్స్, ట్రోఫీ అందజేత



మెడల్స్, ట్రోఫీ అందిస్తున్న ఎస్సై తిరుపతి

రామడుగు: కరాటే పోటీల్లో ప్రతిభను చూపిన అక్షర స్కూల్ విద్యార్థులకు మంగళవారం ఎస్సై తోట తిరుపతి మెడల్స్‌తో పాటు ట్రోఫీని అందించి అభినందించారు. సిద్దిపేటలో నిర్వహించిన 37వ నేషనల్ షోటోఖాన్ కరాటే టీహెచ్‌ఆర్ కప్–2023 పోటీల్లో వెపన్ కటా అండర్ –14 విభాగంలో పి. లాస్య, పి. శివచరణ్ గోల్డ్ మెడల్స్, ఇ. హర్షిత, ఎల్. శ్రీమాన్‌తేజ, వి. వివేక్, హర్షవర్ధన్ సిల్వర్ మెడల్స్ సాధించారు. కటా అండర్–14 విభాగంలో జి. వెన్నెల, టి. సాత్విక, శివకుమార్, శశివర్ధన్, సౌమ్య గోల్డ్‌మెడల్స్ సాధించగ, పి.నవ్య, సంతోష్, శివబిందు, వర్షిత, సిల్వర్ మెడల్స్ సాధించగా విద్యార్థులను అభినందించారు. ఓవరాల్ చాంపియన్ షిప్ ట్రోఫీ అందజేశారు. హెచ్ఎం మునీందర్, రాధ, కరాటే మాస్టర్ పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని గడికోట క్రీడామైదానంలో నిర్వహించిన చొప్పదండి నియోజకవర్గ ప్రీమియర్ లీగ్ సీజన్–1 క్రికెట్ పోటీల్లో విజేతలు స్కై వారియర్స్, రైసింగ్ స్టార్ జట్లకు మంగళవారం టోర్నీ నిర్వాహకులు ట్రోఫీలు అందజేశారు. ట్రోఫీలను గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి సమకూర్చగా నిర్వాహకులు ఎడవెల్లి ఆనందరెడ్డి, నీలం చందు, బోదాస్ తిరుపతి, శ్రీనివాస్, గంగస్వామి, రాజు, మల్లేశం, కమలాసన్ అందజేశారు.



రామడుగు: ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

హుజూరాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలి

సైదాపూర్: హుజూరాబాద్‌ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని న్యాయవాది, సాహితీవేత్త, వెన్కెపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ కలకోటి కిషన్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హుజూరాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాలను కలిపి ఏర్పాటు చేయాలని, ఇప్పటికే రెండు నియోజకవర్గాల్లో 12 మండలాలు ఉన్నాయని, సైదాపూర్ మండలంలోని గొడిశాలను నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దివంగత ప్రధాని పీవీ నర్సింహారావు పుట్టిన గడ్డ హుజూరాబాద్‌ను జిల్లా చేయాలని, బొమ్మకల్, అమ్మనగుర్తి, గుండ్లపల్లి, నల్లరామయ్యపల్లి, గుజ్జులపల్లి, ఎల్లంపల్లి, రాములపల్లి, ఎలబోతారం గ్రామాలతో గొడిశాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు.

నియామకం

రామడుగు: మండలంలోని వెదిర గ్రామానికి చెందిన ఎండీ శామీమ్ బీఎస్పీ చొప్పదండి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈమేరకు మంగళవారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

హుజూరాబాద్: పెరిక కులసంఘం రాష్ట్ర కమిటీ కార్యదర్శి, కార్యనిర్వాహక కార్యదర్శిగా పట్టణానికి చెందిన శ్రీనివాస్, రజనీకాంత్ నియామకమయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు మద్ద లింగయ్య మంగళవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. నియామకానికి సహకరించిన భవన నిర్మాణ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూసాని శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గాండ్ల చంద్రశేఖర్, కార్యదర్శి బస్వ వెంకన్న, మండలాధ్యక్షుడు మీస రమేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

హుజూరాబాద్: సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన తాళ్లపెల్లి రమేష్‌గౌడ్‌ను నియమిస్తూ మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్యగౌడ్ ఉత్తర్వులు అందజేశారు. రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ... సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, నియామకానికి సహకరించిన సింగం సత్తయ్యగౌడ్, గౌరవ అధ్యక్షుడు కలర్ సత్తెన్నగౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సంపునూరి మల్లేశంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగోని బుచ్చయ్యగౌడ్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

అఖిల భారత యాదవ మహాసభ సమావేశం



మాట్లాడుతున్న సత్యనారాయణయాదవ్

ఇల్లందకుంట: అఖిల భారత యాదవ మహాసభ హుజూరాబాద్ నియోజకవర్గ సమావేశం మంగళవారం ఇల్లందకుంటలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యనారాయణయాదవ్ హాజరై మాట్లాడారు. నియోజకవర్గానికి సంబంధించిన మండలాల అధ్యక్షులు యథావిధిగా కొనసాగుతారని, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేస్తూ సంఘం విలువలను దిగజారుస్తూ కొత్త సంఘాలను ఏర్పాటు చేస్తున్నారని, అట్టిసంఘాలు అఖిలభారత యాదవ సంఘం నిబంధనల ప్రకారం చెల్లవని అన్నారు. అనంతరం ఆయా మండలాల అధ్యక్షులను సత్యనారాయణయాదవ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు బీనవేన మహిపాల్ యాదవ్, బరిగే భిక్షపతి, మర్రి కుమార్, మేకల మల్లయ్య, తనుగుల రమేశ్, పాల్గొన్నారు.

ఆర్థికసాయం

జమ్మికుంట: మండలంలోని కోరపల్లి గ్రామంలో పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్లె ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల మృతిచెందిన వడ్లకొండ మల్లయ్యగౌడ్ కుటుంబానికి రూ.ఐదువేలు, యాభై కేజీల బియ్యం మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవిగౌడ్, గండి రంజిత్ గౌడ్, గిరవేన రాజయ్య, తాటిగంటి వీరస్వామి, గిరవేన బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలపై శిక్షణ



శిక్షణకు హాజరైన కేజీబీవీ టీచర్లు

ఇల్లందకుంట: మండలంలోని శ్రీరాములపేట గ్రామంలోని కేజీబీవీలో టీచర్లకు ప్రత్యేక అధికారి రమాదేవి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జీవన నైపుణ్యాలపై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు, శిక్షణ కోఆర్డినేటర్ కృపారాణి హాజరై జీవన నైపుణ్యాలపై విలువైన సమాచారం అందించారు. కార్యక్రమంలో వీణవంక, మానకొండూర్, శంకరపట్నం కేజీబీవీల డీఆర్‌పీలు స్వప్న, ప్రసన్న, రజిత పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● వెదిరలో ప్రీ స్కూల్ మేళా

రామడుగు: మండలంలోని వెదిర అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ మేళా నిర్వహించారు. సీడీపీవో కస్తూరి మాట్లాడారు. తల్లిదండ్రులు ప్రీ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇయోగా, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ ఎం గీత, ఎంపీటీసీ అనిల్‌కుమార్, సూపర్‌వైజర్లు సుధారాణి, జయప్రద, ఉపసర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఏసీడీపీవో సౌందర్య, వైద్యాధికారులు రజిత, ప్రవీణ్, పవన్, పంచాయతీ కార్యదర్శి రమేశ్, అంగన్‌వాడీ టీచర్లు, హెచ్‌ఎంలు, టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

● పోషకాహారం తీసుకోవాలి

వీణవంక: ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు శశికిరణ్మయి, శ్యామలాదేవి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోషణ్ అభియాన్ నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

● రైతుల శ్రేయస్సుకు పాటుపడుతున్నాం

శంకరపట్నం: రైతులకు సకాలంలో ఎరువులు అందించి పండించిన ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, సహకార సంఘం చైర్మన్ మధుకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాడికల్‌లో సంఘం మహాసభ నిర్వహించారు. పంటరుణాలు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, దీర్ఘకాలిక రుణాలు అందిస్తు రైతు శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని గ్రామాల్లో గోదాములు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సకాలంలో రుణాలు చెల్లించి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి సంఘం అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. సీఈఓ వేణుమాధవ్, సహాయ కార్యదర్శి వీరస్వామి, సర్పంచ్ సంపత్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

● బీఆర్‌ఎస్‌లో చేరిక

గంగాధర: రజకుల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బీజేపీ రజక మోర్చా గంగాధర మండల శాఖ అధ్యక్షుడు, బూరుగుపల్లి గ్రామ పరిధి బొమ్మకంటిపల్లికి చెందిన జాగిరపు అంజయ్య, నాయకుడు ఇరుకుల్ల నాగార్జునతో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

● హ్యాట్రిక్ విజయమే లక్ష్యం

గన్నేరువరం: మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా యువజన నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్‌ఎస్ యువజన విభాగం మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల ముఖ్య యువజన నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. ఎమ్మెల్యే, జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని, అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. వచ్చే నెలలో ఆరువందల బైక్‌లతో యువగర్జన ప్రచార ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. మండల యూత్ అధ్యక్షుడు కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్, సభ్యులు, పాల్గొన్నారు.

● పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

గన్నేరువరం: పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం గన్నేరువరంలో మండల, గ్రామశాఖ అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పల్లెపల్లెకు కాంగ్రెస్, గడపగడపకు కవ్వంపల్లి కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఎన్నికల హామీ ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటా ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. మాదాపూర్‌లో కూడా కార్యక్రమం నిర్వహించారు. యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా కార్యదర్శి సునీల్, జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎస్సీ, బీసీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అనిల్, మల్లేశం చంద్రారెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, నాయకులు మ ల్లేశం, అంజయ్య, శ్రీకాంత్, విజేందర్, మల్లయ్య, రాజిరెడ్డి పాల్గొన్నారు.

● గ్యారెంటీ కార్డులను ఇంటింటికీ చేర్చాలి

చొప్పదండి: కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులను ఇంటింటికీ చేర్చాల్సిన బాధ్యతను బూత్ ఏజెంట్లు, వారిని మానిటర్ చేసే ఫెసిలేటర్లు తీసుకోవాలని ఏఐసీసీ ఎల్‌డీఎం కోఆర్డినేటర్ శ్రీకాంత్ కోరారు. కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఎల్‌డీఎం కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని ముఖ్య నేతలకు ట్రైనింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● మొగిలిపాలెంలో కోతుల పట్టివేత

తిమ్మాపూర్: మండలంలోని మొగిలిపాలెంలో కోతుల బెడద ఎక్కువైంది. పంటలను ధ్వంసం చేయడంతోపాటు ఇళ్లలోనూ చొరబడి సామగ్రి ఎత్తుకెళ్తున్నాయి. అడ్డుకోబోయిన వారిపై దాడిచేస్తున్నాయి. ఒంటరిగా వెళ్లడానికి గ్రామస్తులు భయపడుతున్నారు. దీంతో పంచాయతీ ఆధ్వర్యంలో కోతులను పట్టి తరలించాలని నిర్ణయించారు. మంగళవారం నుంచి కోతులు పట్టే కార్యక్రమం చేపట్టినట్టు సర్పంచ్ మోరపల్లి సుస్మితారమణారెడ్డి తెలిపారు. గ్రామస్తులు సహకరించాలని కోరారు.

● దీక్షకు తరలిరండి

జమ్మికుంట: హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 30న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్షకు తరలిరావాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చందారాజు మంగళవారం పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని అన్నారు. దీక్షతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, కార్పొరేషన్ సాధించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి శివనాథుని శ్రీనివాస్, కన్న కృష్ణ, జిల్లా కోశాధికారి అనగం శ్రీనివాస్, అదనపు కార్యదర్శి ఉప్పల రమేశ్ పాల్గొన్నారు.

● జమ్మికుంటలో హీరో సుమన్ సందడి

జమ్మికుంట: జమ్మికుంటలో సినీ నటుడు సుమన్ సందడి చేశారు. అమ్మ ప్రొడక్షన్స్‌లో నిర్మిస్తున్న ఓ చిత్ర షూటింగ్ నిమిత్తం జమ్మికుంటకువచ్చారు. పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న, ప్రతాప్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్ సుమన్‌ను సన్మానించారు.